కల్యాణి సుందరి జగన్నాథ్

# అగ్నిపుష్పం



ఉదయాన్నే సన్నాహాలన్నీ ఆరంభమైనాయి. ఆహ్వానించిన వాళ్ళంతా నెమ్మదిగావచ్చి చేరుకున్నారు.

శివరావుకి మట్టుకి ఏదో వెలితిగానే వుంది. సుభద్రక్కా, అంకయ్యబావ ఇంకా రాలేదు.

ఇందిర ఎప్పటికంటె ఇంకా ముభావంగానేవుంది. ఇంత వరకూ గొత్తెలాగుండే శివరావు ఈవేళ పాపకేం పేరెడతాడో చెప్ప దంలేదు. అతనికాపట్టుదల ఉండడం ఆవిడకి అర్థంకాలేదు.

ఆవిడ పట్టుదల స్వభావం విషయం మాత్రం శివరావుకి తన పెళ్ళి అయిన కొద్ది రోజుల్లోనే తెలిసింది.

పెళ్ళి కొచ్చిన వారంతా ఎక్కడి వాళ్ళక్కడికి వెళ్ళిపోయాక, కొన్నాళ్ళపాటు ఇల్లుగిద్ది, క్రొత్త కోడలికి కాస్త ఆలవాటయ్యేవరకూ ఉండి మరీ పోదామని, సుభద్రక్కా, అంకయ్యాగారూ వుండి పోయారు. ఇందిర తండ్రి కృష్ణమూర్తిగారు, దూర దేశం కలకత్తా తిరిగి వెళ్ళిపోవాలిగదా అని, సెలవుకాస్త పొడిగించుకుని మరీ వుండి పోయారు. ఇహను వీళ్ళంతా వెళ్ళటం దగ్గర బడ్డ ఒకరోజున సుభ ద్రక్క అందరికీ కాఫీలూ ఫలహారాలూ వడ్డిస్తూంది. ఇందిరమట్టుకు, తన ప్లేటులో కెలికి కెలికి పడేసుకుంటూంది. ఇది గమనిస్తున్న శివరావు. "దానికా ఫలహారం సాయించక పోతే మరేం కావాలో అడిగి మరీ చెయ్యక పోయావా అక్కా" అన్నాడు సుభద్రతో. ఇందిర వెంటనే ముఖం ముడుచుకుని ఫలహారం వదిలిపెట్టి విసురుగా వెళ్ళి చెయ్యి కడుక్కుంది.

"నీవు నోరువిప్పి చెప్పకపోతే ఎల్లా తెలుస్తుందమ్మా ఇందిరా, మాకు ?" అంది సుభద్ర.

అసలా మనస్సులో ఏమేమి ఊహలున్నాయో తెలుసుకోడం ఎలా చెప్మా అనుకున్నాడు అంకయ్య.

కృష్ణమూర్తిగారు మాత్రం, సంతృప్తిగా చిరునవ్వుతో "అసలు మా అమ్మాయి ఎవ్వరు ఏది చెప్పినా వినదుగా. దానికే తోచాలి. అప్పుడు చేస్తుంది. దానికి బుద్ధి పుడితేనే మాటలయినా ఆపుతుంది. ఏది వద్దన్నామో తప్పకుండా అపనే చేస్తుంది." అన్నాడు "ఇంతెందుకు ? దాని చిన్నప్పుడు, వాళ్ళవ్వగారు బ్రతికి వున్న రోజుల్లో, పల్లెటూళ్ళో ఆడుకుంటూ, ఆడుకుంటూ, క్రింద పడివున్న పెద్ద, ఎర్రటి ఎద్దుమెడ పూస ఒకటి ముక్కులో పెట్టు కుంటూందిట. ఆ పూస జారి క్రింద పడిపోతూందిట. వాళ్ళవ్వగారు దూరాన్నించి చూచి "ఒసేవ్ ఒక్కటి గుద్దుతాను ఆ పూసక్రింద పడెయ్యి. చస్తావ్ !" అని అరచిందట. అంతే ! ఇహనాపూసని క్రిందపడనివ్వకుండా ముక్కులో పెట్టుకుని లోపలికి తోసుకుంటూం దిట. ఆవిడ మళ్ళా అరిచింది, దూరాన్ని పని చేసుకుంటూ. అరిచిన కొద్దీ పూసని ఇంకా లోపలికి తోసిందిట, ఇది. ఆవిడ పరిగెత్తు కుంటూ వచ్చి అన్నంతపనీ చేసిందట. అంటే తలమీద నాలుగు గుద్ది, దీన్ని తుమ్మించి, ఆ పూసని బలాత్కారంగా బయటికి లాగే సిందట." అన్నారు.

ఒక క్షణం ఎవ్వరూ మాట్లాడలేదు. సుభద్రమాత్రం బాధగా "ఏమిపని అమ్మాయ్ అది ? ఇంకా నయం, అ పూస అల్లాగే ముక్కుచివరంటా వెళ్ళిపోతే ! ఆపరేషన్ చేయించాల్సి వచ్చును. ఇంత చక్కగావున్న ఈ ముక్కూ ముఖమూ చెడిపోనుగదా. అల్లాంటిపనులు తప్పమ్మా" అంది. "తల్లిలేని గారాబం పెంపకం" అన్నారు సుబ్రహ్మణ్యంగారు, శివరావు తండ్రి—మాట సర్దుతూ. .

కాని, సుబ్రహ్మణ్యంగారికి లోపల మాత్రం ఒక ప్రక్క బాధగానే వుంటూంది పెళ్ళిలోనుంచే, గొప్ప ఇంటిసంబంధమనీ, చాలా ఏళ్ళ క్రితమే, వ్యాపార విషయంలో కృష్ణమూర్తిగారి సహా యం కావలసి, సంబంధంమాట ఇచ్చినందువల్లనూ కోరిచేశాడు ఈ పెళ్ళి. అయినా, కాళ్ళకి మ్రొక్కమంటే, పెళ్ళికూతురు మ్రొక్కలేదు. నించుని వుండిపోయింది. వంగనేలేదు. పెద్దలూ పేరంటాళ్ళు ముఖముఖాలు చూచుకున్నారు. మామగారి ముఖం చిన్న బోయింది. ఎవర్ని ఏమంటే ఏం లాభం ? చేసుకున్నమ్మకి చేసు కున్నంత అనుకున్నారందరూ.

సరి, అది ఆనాటి మాట.

ఇప్పుడు ఈ శుభకార్యం నడవాలే. అక్కా బావ దగ్గర లేకుండా. తనకూతురికి నామకరణం చెయ్యబుద్ధి కావటంలేదు, శివ




**జొన్నలగడ్డ లలితాదేవి రచనలు**

| | |
|---|---|
| * మృత్యుదూత | 20-00 |
| * అనంగరేఖ | 20-00 |
| * ఫేర్‌వెల్ మైఫ్రెండ్ | 20-00 |
| * రుద్రవీణ | 20-00 |
| * స్వర్ణమందిరం | 20-00 |
| * ఆదిశేషు | 17-00 |
| * ఆశల ఆరాటం | 17-00 |

**గిరిజశ్రీ భగవాన్ రచనలు:**

| | |
|---|---|
| * మరణశాసనం | 25-00 |
| * రుద్రతాండవం | 25-00 |
| * వర్ధిల్లు తాతా వర్ధిల్లు | 20-00 |
| * ప్రేమపాశం | 15-00 |

**ఆదూరి సావిత్రి రచనలు:**

| | |
|---|---|
| * యస్.పి.చక్రవర్తి | 15-00 |
| * మొగలిరేకులు మిన్నాగులు | 22-00 |
| * కళంకమేసిన మనుషులు (ఆంధ్రపత్రిక డైలీ సీరియల్) | 17-00 |
| * జీవన సంగీతం (వనితాజ్యోతి సీరియల్) | 16-00 |
| * పడమట సంధ్యారాగం (ఆంధ్రపత్రిక వీక్లీ సీరియల్) | 16-00 |
| * జీవితమే రంగుల వలయం (ఆంధ్రప్రభ వీక్లీ సీరియల్) | 25-00 |
| * ఈ దేశంలో ఓ ఆడపిల్ల (ఆంధ్రజ్యోతి డైలీ సీరియల్) | 20-00 |
| * ఒడిలో చెలి మెలుకువ రాగం (ఆంధ్రపత్రిక వీక్లీ సీరియల్) | 25-00 |

**విన్నకోట సుశీలాదేవి రచనలు:**

| | |
|---|---|
| * నీడలు-నిజాలు | 20-00 |
| * పయనమెటకోయిలా | 20-00 |

**నండూరి సుబ్బారావు రచన:**

| | |
|---|---|
| * శశికళ | 17-00 |

**కృష్ణజ రచనలు:**

| | |
|---|---|
| * వెదురు పొదలు | 20-00 |
| * మంటల్లో మల్లెపూలు | 20-00 |
| * భయం భయం | 20-00 |

**నాగేశ్వరి పబ్లికేషన్స్**

కోటేశ్వరరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ-[illegible]002.

రావుకి. కాని చెయ్యాలి.

మధ్యాహ్నం తిరిగేటప్పటికి పాపకి పేరెట్టేశారు. వచ్చిన వాళ్ళంతా శుభం అని వెళ్ళారు.

తరువాత శివరావు వచ్చేప్పటోయే ఇండ్లు చూస్తూ గోడకి జారగిలబడి బయటరుగు మీద కూచున్నాడు.

శుభమూ అశుభమూకూడా, సుభద్రక్క, అంకయ్య బావా లేకుండా ఈ ఇంట ఎన్నడూ జరగలేదు. ఆఖరుకి, మనస్సు నిండక వాళ్ళకోసం నిన్న సాయింత్రం ఒక తంతి ఇచ్చేశాడు శివరావు. సావకాశంగా ఉత్తరం వ్రాసి ఉన్నట్టయితే వాళ్ళెప్పుడో వచ్చివుందురు. అంతా వాళ్ళ చేతులమీదనే అవును. అయితే వ్రాయదంపడలే. వ్రాసే పరిస్థితులూ కాకపోయినాయి. ఇన్నాళ్ళూ వాళ్ళకి వ్రాయకుండా వుండడం తప్పే! కాని దానికి కారణం? లేకపోలేదు.

ఎంత గాథ వుంది.

పెళ్ళికివచ్చిన సుభద్ర వెళ్ళేటప్పుడు "ఒరేయ్. మావూరు నీకేదైనా పని తగిలితే ఇద్దరూ రండిరా. మా దగ్గర ఓ నాలుగు రోజులు వుండివస్తురుగాని" అంది. ఆ మాటకి ఇందిర ఎవ్వరూ లేనపుడు "మీ అక్క పిల్చారుగా. ఇంక మేమెందుకు? వెళ్ళరాదూ. ఇంక నెత్తినిపెట్టుకుని చూస్తారు" అంది శివరావును, దెప్పిపొడుస్తూ.

కొన్నాళ్ళయ్యాక, శివరావు "ఇదిగో ఇందిరా, నా పెళ్ళికి ఎంతో మంది నా స్నేహితులు సదంపతులుగా వచ్చారు. వాళ్ళల్లో కొంత మంది కాదోగాప్పో చదువుకున్నవాళ్ళే. అవును, ఆనాడు నిన్నెంతో కలుపుగోలు తనంగా చూచారు. నువ్వే మాట్లాడలేదుగాని; అంటే నీకు క్రొత్తగదూ మరి. అంచేత నువ్వు వాళ్ళతో కలవలేక పోయావులే. అయినా నీమీద ఎంత ప్రేమో చూడు వాళ్ళకి. ఎన్నెన్ని బహుమతులిచ్చారో నీకున్నూ" అంటూంటేనే మధ్యనందుకుని "మేమిమ్మన్నామా? మేమేమంత లేనివాళ్ళం కాదులెండి." అంది తిరస్కారంగా. శివరావు ఖిన్నుడైపోయాడు. అయినా నిభాయించుకుని "అదికాదు ఇందిరా! మనం తిరిగి మర్యాదకి వాళ్ళిళ్ళకి వెళ్ళి చూడాలిగా, అందుకని. బట్టలు కట్టుకో. ఇద్దరమూ వెళదాం రేపు ఆదివారం" అన్నాడు.

"మే మేమీ చదువుకున్నవాళ్ళం కాము. సింగారించుకుని, మొగాళ్ళతో భుజాలు తగుల్చుకుంటూ ఊరేగడానికి. నేనురాను" అంటూ కూచున్న చోటునించీ లేచిపోయింది. శివరావు మనస్సు క్రుంగిపోయింది. ఏ కొరతా లేకుండా, ఏ బాధా తగలకుండా, బాధ్యతాయుతంగా భార్యని చూచుకుందామంటే, ఎప్పటికప్పుడు ఎదురు దెబ్బలే తగుల్తున్నాయి.

"నీకేమన్నా ఇది మూర్ఖమా? లేక ప్రపంచంలో ఎవరన్నా గిట్టదా?" ఈ ప్రశ్న పైకి అనే ధైర్యం లేకపోయిందతనికి.

అయితే అమ్మలక్కలు కొంతమందిమాత్రం "ఆ పెళ్ళిలో ఏదో గర్వమనుకున్నాంగాని సిగ్గులేవుంది. గళ్ళుమన్నమాట విని పిస్తుందేమో చూశావూ, సుబ్రహ్మణ్యంగారింట్లోనుంచీ, నోట్లోనుంచీ నోట్లో నాలికలేదుగదా వాళ్ళ కోడలికి. నల్లననదు, తెల్లననదు. తన ఇల్లేమో తానేమో. మనకీ వున్నారుగా కోడళ్ళు. వాళ్ళ వికవికలూ పకపకలూ; వాళ్ళ గందరగోళమే వాళ్ళది. ఊఁ అంటే కయ్యానికి కాలు దువ్వుతారు." అనుకుంటూండేవాళ్ళు.

ఒకనాడు శివరావు "నాన్నగారి ఎప్పుడెప్పుడు ఏమేమి కావాలో అందిస్తూండుసుమా, మందులూ అవీ సరిగ్గా ఇయ్యి" అన్నాడు ఆఫీసుకెళుతూ.

"మీకూ మీవాళ్ళకీ పనిమనిషి కావాలని పెళ్ళాడారని నాకు తెలియదు" అంది ముఖం ముడుచుకుని ఇందిర.

దీనితో గొడ్డె కరచినవాడిలా ఆశ్చర్యపడ్డాడు శివరావు. తన ఆర్థికస్థితి అంతా తెలిసేగా పెళ్ళి చేశారు. మరుగు ఏమీలేదే.

ఆ రోజంతా అతనికి ఆఫీసులో పని తోచలేదు. సాయంత్రం ఇంటికి రాబుద్ధి కాలేదు వెంటనే. మనస్సు శాంతికోసం అల్లాడుతూంది. కాళ్ళు, అప్రయత్నంగా, చిన్నతనంనించీ, తల్లిపోయిన తరువాత, కాలేజీ సెలవులకి వచ్చినప్పుడూ, ఒంటరిగా కాసేపు ప్రశాంతిగా గడిపే కాలవ ఒడ్డుకి ఈడ్చుకొచ్చినాయి. అక్కడ గడ్డిమీద చతికిలబడ్డాడు. చుట్టూ పచ్చటి పొలాలూ, అక్కడక్కడా గట్టుమీద చెట్లూ, కనుచూపుమేర చుట్టూ అంతా నిశ్శబ్దం. తనశ్వాస తనకే వినిపిస్తోంది.

నిట్టూరుస్తూ తనముందర కాలవకేసి చూస్తూ వుండిపోయాడు. ఇది మంచినీటి కాలవ కాస్తపైగా ఎర్రకాలువ దీనితో కలిసింది. రెండు కాలువలూ కలసి ఒకటిగా ప్రవహిస్తోంది. అందునల్లనే కాబోలు ఈ కాలువ పొడుగునా, ఒక ప్రక్క ఒకరంగూ రెండో ప్రక్క మరోరంగుతో, కాలువ మధ్య గీత గీసినట్టూ, రెండు రంగులతో నీళ్ళు కలవకుండానే, వేరు వేరుగా ఒకే కాలువగా ప్రవహిస్తున్నాయి. ఇల్లా ఎక్కడికో వెళ్ళిపోతూంది ఆ కాలువ. తన జీవితమూ అంతేననిపించింది శివరావుకి. అసలే భూనమైన తన చీకటి బ్రతుకులో క్రొత్త బరువుల భారం కనిపించింది దానితో తన శరీరమే మొయ్యలేని బరువుగా తోచింది. నిస్సారంగా ఆకాశంకేసి చూస్తూ తలక్రింద రెండు చేతులూ ముడుచుకుని, వెల్లకిలగా గడ్డిమీద పడుకున్నాడు.

సరిగా ఇదే తీరుగా, ఒక సంవత్సరం క్రితం, తను ఉద్యోగం చేస్తున్న ఊళ్ళో, చిన్న మిద్దెమీద పడుకున్న రాత్రి జ్ఞాపకం వచ్చిందతనికి.

ఎన్నిఆశలతో ఆ మిద్దెయిల్లు బాడిగకి తీసుకున్నాడో, ఉద్యోగం అవంగానే, ఇప్పుడాఇంట్లో ఒంటరిగా కాలం వెళ్ళబుచ్చుకుంటున్నాడు. నిద్ర పట్టడంలేదు. నుదుటిమీద చెయ్యి చాచుకుని, ఆలోచనగా పైకి ఆకాశంకేసి చూస్తూ పడుకున్నాడు. పైన చిన్న లేత మబ్బులు అక్కడక్కడా అలుముకున్నాయి. భోజనం సయించలేదు ఈవేళ మరీని. కాని కడుపులో ఆకలి తెలియటంలేదు. చుట్టూ ప్రపంచమంతా నిద్రలో పండుకుంది. ఆకాశంమీద, లేత వెలిమబ్బు క్రింద, ఒకే ఒక తెల్లటికొంగ, ఒంటరిగా బేక్‌బేక్ మని అరుచుకుంటూ, స్వస్థలానికి ఎగిరి పోతూంది - జనానువారి లేత రంగుల చిత్రం స్ఫురణకిస్తూ.

పాపం! ఆ కొంగ ఏమయి వుంటుంది. తన బృందం అంతా ముందరే వెళ్ళిపోయారు గావును. ఇది ఒంటరిగా వెడుతోంది అనుకున్నాడు శివరావు. ఏం? అక్కడికి వెళ్ళకపోతే ఉన్నచోటే ఉండిపోకూడదూ ఆ కొంగ. ఇంత రాత్రిబడ్డా కూడా ఏదోగూడూ, పిల్లా జల్లా, తన బృందం కావాలల్లేవుంది. అందుకే ఏదో పడిపోయినట్టూ


శారదా వారి నవలా కుసుమాలు

మైనంపాటి భాస్కర్ - డెత్ విష్

బొమ్మిడి అచ్చారావు - సముద్రవిహారం
(ఆం.ప.స. సౌజన్యంతో)

దంతూరి పండరీనాథ్ - ది బ్లూఫిల్మ్స్
(మయూరి వీక్లీ సౌజన్యంతో)

— మా ఇతర ప్రచురణలు —

కొమ్మనాపల్లి గణపతిరావు

| | |
|---|---|
| భైరవ నాదం | 30/- |
| అగ్నిహోత్రుడు | 25/- |
| దినైటర్ | 30/- |
| అరణ్యకాండ | 25/- |
| హంసధ్వని | 25/- |
| పడిలేచే కడలి తరంగం | 20/- |
| అస్తమించని సూర్యుడు | 15/- |
| అభిషేకం | 14/- |
| నానీ నీకీ నేలచాలు | 16/- |

యర్రంశెట్టి శాయి

| | |
|---|---|
| అగ్నిపంజరం | 25/- |
| రెండోమనసు | 17/- |
| సినీ పంచతంత్రం | 18/- |
| జనరంజని | 16/- |

(అడ్వాన్సు లేని ఆర్డర్లు అంగీకరించబడవు)

శ్రీ శారదా పబ్లిషింగ్ హౌస్

ఏలూరు రోడ్డు - విజయవాడ - 2.

రజతోత్సవ ప్రత్యేక సంచిక
సందర్భంగా శుభాకాంక్షలు

లేడీ సూపర్ రైటర్-నవ్యనవలా చంద్రిక
రావినూతల
సువర్ణ కన్నన్
నవలా ప్రభంజనం

* సాగర సంగమం (మయూరి వీక్లీ సూపర్ హిట్ సీరియల్) 30/-
* మంజీర నాదం (ఆంధ్రపత్రిక వీక్లీ సూపర్ హిట్ సీరియల్) 30/-
* ప్రణయిని (వనితాజ్యోతి మంత్లీ ఏకసం॥ సీరియల్) 22/-
* వెన్నెల నీడ (పల్లకి వీక్లీ సూపర్ హిట్ సీరియల్) 32/-
* కరిగిన శిల (ఆంధ్రపత్రిక వీక్లీ సీరియల్) 30/-
* పరాధీన (ఆంధ్రప్రభ డైలీ సీరియల్) 30/-
* ఛుక్-ఛుక్-ఛుక్ (స్వాతి వీక్లీ సీరియల్) 26/-
* యవనిక (శ్రీవాణి మంత్లీ సీరియల్) 25/-
* అలకల కొలికి (స్వాతి మంత్లీ సీరియల్) 22/-
* కాంచన సౌధం (ఆంధ్రపత్రిక వీక్లీ సీరియల్) 22/-
* క్లిక్-క్లిక్-క్లిక్ (ఆంధ్రజ్యోతి వీక్లీ సీరియల్) 22/-
* పాతాళగంగ (ఆంధ్రజ్యోతి వీక్లీ సీరియల్) 20/-
* అజేయుడు (సినీ డైరెక్ట్ నవల) 24/-
* మమతల డోలికలు 19/-

ఆంధ్రుల ప్రతిష్టాత్మక రచయిత్రి
లల్లాదేవి
ప్రత్యేక తరహా నవలలు

* యశోధర (టీనేజ్ లవ్ స్టోరీ) 30/-
* మహాగురు (డ్రగ్ ఎడిక్షన్ పై సంధించిన డైరెక్ట్ నవలాస్త్రం) 30/-
* మన్మథరేఖ (ఆంధ్రపత్రిక వీక్లీ సీరియల్) 30/-
(వాత్స్యాయన కామసూత్రాలకు అద్దం పట్టే నవల)
* ఎయిడ్స్ (ఎయిడ్స్ పై వచ్చిన తొలి సమగ్ర పరిశోధనాత్మక నవల) 30/-
* మన్మథ పూజ (స్వాతి వీక్లీ సీరియల్) 20/-
* సులక్షణ (డైరెక్ట్ నవల) 20/-

* పూర్తి కేటలాగుకై వ్రాయండి! *

లక్ష్మీ పబ్లికేషన్స్
రామమందిరం వీధి, గవర్నరుపేట
విజయవాడ-2

పోతూంది.

నాన్నగారి ఉత్తరమూ, దాన్ని వెన్నాడుతూ వచ్చిన టెలిగ్రామూ కళ్ళముందు కొచ్చినాయి. ఆయనని కష్టపెట్టడమెందుకు? అవును. ఆయనని కష్టపెట్టి తను సాధించేదేముంది గనుకను? ఇంతకీ నాన్నగారు బాధపడేస్థితిలో వున్నారా? ఈ మధ్య ఆరోగ్యం బాగా క్షీణించిపోతూందాయె. ఆర్థికంగానూ ఇటీవల దెబ్బతింది. తనని కనిపెట్టుకుని ఉండడానికి, సంసారం దిద్దడానికి ఒక దిక్కవసరమేగా! తను ఒక్కడేగా ఆ వృద్ధుడికి అండ. తనాఉద్యోగం చెయ్యవలసిన అవసరం వచ్చె. ఆడ దిక్కవసరం. పవిత్రప్రేమకి తాను నోచుకోలేదు. జీవితాన్ని ముంచెత్తిన మధురస్మృతికి ద్రోహం చెయ్యగలడా? తను నిర్జీవ జీవితం గడపాలి. ఎవ్వరికొరకు? "ప్రేమలో త్యాగం ఉండాలి, త్యాగంలేని ప్రేమ స్వలాభమే అవుతుంది బావా". ఆ దివ్య వాక్కులు, ఇంకా వినబడుతూనే ఉన్నాయి ఆకాశవాణిలా. త్యాగం చెయ్యనా? చేస్తా నాన్నగారికోసం. సరే. రేపే బయలుదేరతా. ఆ పెళ్ళికూతురు ఎవ్వతో ఏమో! ఎవ్వరయితే ఏం? ఏదాయి అయినా ఒకటే పళ్ళూడగొట్టుకోడానికి.

ఆ జ్ఞాపకాలన్నీ దిగమింగి కాలువ ఒడ్డునించీ సందెదీపాల వేళకి ఇల్లు చేరుకున్నాడు శివరావు.

రోజులు గడుస్తున్నాయి.

ఒకనాడు ఇంటికొచ్చేసరికి, సుభద్రక్కనుంచీ ఉత్తరం వచ్చింది. ఎవ్వరో, అతనికంటే ముందే అది చించి చదివారు. ఇందిరకి ఏడవమాసం రాగానే, తనువచ్చి కాయశక్తులా తోడ్పడతానని వ్రాసింది అక్కగారు.

శివరావు కళ్ళు చెమ్మగిల్లినాయి. అక్క దేవతలలో ఎన్నికోదగినది. అవునుపాపం. ఇందిరకి తల్లిలేదుగా. తల్లిలా సుభద్ర అండగావుంది. ఇందిర అదృష్టవంతురాలు. తనూ భార్యని తల్లిలేని కొరతలేకుండా చూసుకోవాలని నిశ్చయించుకున్నాడు.

ఉత్తరం చేతపట్టుకుని, ఇందిర వద్దకొచ్చి "ఈ ఉత్తరం చదివేవుంటావుగా, ఇందిరా. అక్కని రమ్మని వ్రాద్దామా మరి, నీవే వ్రాయి" అన్నాడు శివరావు. మాటమాటాడకుండా, నించున్న చోటనించీ గిరుక్కున వెనక్కి తిరిగి, చరచరా వెళ్ళిపోయింది ఇందిర. శివరావు నోటమాటరాలేదు. వెనక్కి తిరిగి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఇందిర, తానువివాహమాడిన భార్య. రవిని ప్రేమించకుండా వుండడానికి తనకి హక్కులేదు. పెండ్లాడకనే వుండాలి. పెండ్లాడిన తరువాత ప్రేమించి తీరాలి. ఇందిరని ప్రేమించడానికి ప్రయత్నించి ప్రేమిస్తూనే ఉన్నాడు. లేదనడానికి వీలులేదు కాని అది వేరు. తనువుమరచి నిట్టూర్చినప్పుడు కళ్ళనిండా నీళ్ళు తొణికిసలాడినప్పుడు గొంతుకలోఏదో స్తంభించిపోయి గుండె గబగబా కొట్టుకున్నప్పుడు, హృదయాంతరాళాలలో, తీర్చి చెప్పలేని, ఒక నిండు పొంగు అదేదో అది మాత్రంకాదు. అది పిలుపుకందని ఆ దివ్యమూర్తికే చెందినది. ఆ పిల్లని తల్చుకున్నప్పుడే ఆ అనుభూతి. ఆ ప్రేమకి అతను దాసుడు. దానికీ తన ఈ నిత్యజీవితానికి సంబంధం లేదు.

ఆ మరునాటి ఉదయాన్న శివరావు బయటకొచ్చేసరికి వెనక

వసారాలో కుంపటి వెలిగిస్తోంది ఇ ర—అతి నిర్లక్ష్యంగా శివ
రావుకి గాభరా అయిపోయింది. అదే! అరెరే! నీకుగాదూ,
చెప్పేది! ఎన్నిసార్లు చెప్పను? ! నివ్వు భద్రం అన్నానా?
ఎన్నిసార్లు? బుద్ధి ఉండాలి!" అ రే పల్చటిచీరలాయే! అయ్యో!
దేముడా!" అని కోపంగా కొట్ట నట్టూ, గాభరాగా అన్నాడు.
ఇందిరకి ఈ ధోరణి అర్థ కాలేదు. మరీ ఒళ్ళు మండు
కొచ్చింది.

"ఏం పల్చని చీరలు చ వుకున్నవాళ్ళేగాని మాలాంటి
మోటుగొడ్డు కట్టుకోకూడదా? మా జాగ్రత్త మాకు తెలుసు. మీరు
మాకు చిన్నపిల్లలకిచె ప్పినట్టూ ఏ చెప్పనక్కర్లే" అంది ఈస
డింపుగా. శివరావు ముఖం చిన్నపు కున్నాడు.

కాసేపయ్యాక కాఫీ తీసుక గదిలోకి వెళ్ళింది. శివరావు
గదిమధ్య నించుని వున్నాడు అటు తిరిగి-ఎదురుంగా గోడనానుకుని
వున్న మేజామీదనించీ, గోడకేసి స్తూ. ఇందిర మాట్లాడకుండా
కాఫీ టేబిలుమీదపెట్టి వస్తూ అటు డప్రక్కగా చూచింది. మేజా
ప్రక్కనున్న కిటికీలోనూ ఎవ్వరూ ు. గోడమీద టేబిలుకి పైగా
ఒక కాలేజీగ్రూప్ ఫొటోతప్ప ఇం మనస్సులో ఏ బాధా ఏ ఆలో
చనా సోకలేదు.

కాని, జీవితం ఒక్కొక్క 3 దుర్భరం అనిపిస్తోంది శివ
రావుకి. ఎన్నాళ్లో ఎక్కడికో ఈ త లేని జీవితయాత్ర, ఏదో గత
జన్మలో జరిగినట్టున్నది. తను విన్న రమూ, తను చూచిన చేష్టలూ,
దీవెనలా తనమీదవాలిన చూపూ. ! అనుక్షణమూ తన చుట్టూ
వున్నాయి. ఆ స్ఫురణలు తనలో వున్నాయి. తానే ఆ స్ఫురణ
కాను వేరేలేదు.

మరోనాడు తన గది కిటికీ నించీ, చూస్తూ నిలబడ్డాడు
శివరావు—పెరట్లోకి. ఎదురుంగా పెరట్లో, చుట్టూ వెదురుబద్దలు
పాతి గూడులాగు కట్టిన, గులాబీపూ చెట్టుకి చుట్టూవున్న బద్దలన్నీ
తీసేసి, చెట్టుక్రింద వాటంతటవే రాలిపడి వుండే ఎర్రగులాబీ
పూల రేకులన్నీ శుభ్రంగా తుడిచి రేశారు ఎవ్వరో. చెట్టుబావురు
మంటోంది. శివరావుకి ఒళ్ళంతా చెమట్లు పోసినట్లయింది. అది
అతని ఆరాధ్యదైవం అతనికిచ్చిన ర 'డామస్క్' గులాబీ చెట్టు.
అప్పటినించీ తన కూడానే వుంచి ది. ఆ చెట్టు దగ్గరికి ఎవ్వరూ
వెళ్ళకుండా, ఆ చెట్టుని ఎవ్వరూ అంటుకోకుండా, ఆ పువ్వులు
ఎవ్వరూ కొయ్యకుండా వుండేటంద అంత బందోబస్తు చేశాడు.

ఒక్క అడుగులో పెరట్లోకి వచ్చాడు శివరావు. నూతిదగ్గర
బట్టలుతుకుతూన్న పనిమనిషిని ". రు ఈ పనిచేశారు? ఆ చెట్టు
దగ్గరికి ఎవ్వరూ వెళ్ళకూడదని నే న్నిసార్లు చెప్పాను. ఏం చెప్పు,
ఎందుకా పువ్వులన్నీ తుడిచిపారే వు?" అని గబగబా గట్టిగా
అరిచాడు. "ఆ ఎదురుబద్దలన్నీ స్థల మింగేస్తావుండాయని, ఆ శెట్టు
శుట్టూ పువ్వులూ ఆకులూ రాలి శివిలా గుండాది, శుబ్బరంగా
తుడిశెయ్యమని అమ్మగారు శెప్పార డి. ఆమెకి శుబ్బరం లేకపోతే
కావా శికాకుపడతారుగదయ్యా, దుకని" అన్నది భయంగా,
పనిమనిషి.

శివరావు కాళ్ళీడ్చుకుంటూ న గదిలోకి వచ్చి, మేజావద్ద
కుర్చీలో కూలబడ్డాడు. కరుడు ట్టుకుపోయిన స్మృతులన్నీ,



'కమ్మవారి కళ్యాణానికి.....
'కాకతీయ'
అంకితం!
సకాలంలో సత్ఫలితం!

తగిన సంబంధాలైతేనే
మీ వివరాలు తెలియజేస్తాము
దేశ విదేశీ సంబంధాలకు
సంకోచం లేకుండా
సంప్రదించండి!

కాకతీయ
బెంజిసర్కిల్
లారీ ఓనర్స్ కళ్యాణమండపం ఎదుట
విజయవాడ-6, Ph: 52499.

* 697, అన్నానగర్
మద్రాస్-600 101

* ప్లాట్ నెం: 247, సీతమ్మధార
నార్త్ ఎక్స్‌టెన్షన్, విశాఖపట్నం-13
Ph: 654974



ఒక్కసారి దేవుడిముందు వేసిన పరిమళధూపాలలా పైకి లేచినాయి.

ఎన్నిసార్లు ఎంత అప్యాయంగా తన పెట్టె సర్దిపెట్టేది ఆ ప్రేమమూర్తి. హాస్టలునించీ ఈ వూరు వచ్చేటప్పుడూ తిరిగి హాస్టలుకి వెళ్ళేటప్పుడూ తమ వాళ్ళింట్లో మకాం లేకుండా వచ్చేవాడే గాదు. కాలేజీలో రోజూ చూస్తూన్నా, తిరిగి సాయంత్రం పుణ్యక్షేత్ర యాత్రలా వాళ్ళింటికి వెళ్ళేవాడు. అఖరిరోజుల్లో నాన్న ఒకసారి వాళ్ళింటికొచ్చినపుడు, అనుమానం పడ్డట్టుగా వుంది. ఆ పిల్లనీ, వాళ్ళ వాళ్ళనీ ఏదో అన్నట్టుగా వుంది, తను దగ్గర లేనప్పుడు నాన్నగారు. ఆ తరువాతనే, ఆ దేవత శివరావుతో అన్నది–"బావా, మేము బీదవాళ్ళం. మీ అంతస్తుకి తూగలేవం. నేను మరెవ్వరినీ పెండ్లాడను, ఆడలేను. ఆ తలపే అసహ్యం. నిన్నే తల్చుకుంటూ జీవితమంతా గడుపుతాను. మీ నాన్నగారికి నా సంబంధం ఇష్టం లేదు, ఆయన్ని కష్టపెట్టవద్దు. నీవుతప్ప ఎవ్వరూ లేరు ఆయనకి. ఆయన ఇష్టం వచ్చిన సంబంధం నీవు సుఖంగా పెండ్లాడు. నీవు సుఖంగా వుంటే నాకదేచాలు" అంది వెక్కివెక్కి ఏడుస్తూ. "నీవు లేని బ్రతుకుకంటే చావడమేమేలు" అన్నాడు శివరావు ఖచ్చితంగా. "మృత్యువు మృతులకి కాదు బావా, దాని బాధ మిగిలివున్నవాళ్ళకే" అంది ఆ అమ్మాయి.

అనాడు నిశ్చయించాడు శివరావు, తన తండ్రిమీద ఆర్థికంగా



ఆధారపడకూడదనీ, తను ప్రత్యేకంగా ఏదో ఒక ఉద్యోగం చేసుకుని, తండ్రి సమ్మతించకపోయినా ఈ పిల్లదానిని పెండ్లాడి తీరాలనీ.

ఆ ఉద్యోగంలో చేరడానికి ఊరు వెళ్ళేటపుడు మళ్ళీ వాళ్ళింట్లో దిగాడు శివరావు. అనాడు ఇచ్చింది ఈ రోజాచెట్టు. అపుడు సరిగ్గా మూరెడు అంటు. బంగారు కలశంలాగా తొట్టెని ఆ వూరు చేర్చుకున్నాడు తనతో కూడా.

ఆలోచనలతో, ఆశలతో కాలం గడుపుతున్నాడు శివరావు ఉద్యోగి అయి.

సంవత్సరం గడచవచ్చింది. పెద్ద తొట్టిలో స్వయంగా నీళ్ళు పోస్తూ పెంచుతున్నాడు గులాబీ మొక్కని.

"ఎల్లుండి నాకు కాన్వకేషను బావా, చక్కని ఆశీర్వాదాలు పంపు" అని ఉత్తరం వచ్చిందతనికి. వరసకి తను బావ కాకపోయినా, ఆ పిల్ల అతన్ని ఎప్పుడూ అల్లాగే పిల్చేది.

"ఉద్యోగం క్రొత్తది. నాకు సెలవు దొరకదు. నీకూ చదువు ఏదో పూర్తి అయిందిగనుక, మీవాళ్ళనడిగి తొందరలోనే పెండ్లి నిశ్చయిస్తాను. నిన్ను రథంమీద పెట్టి తెచ్చుకుంటాను. నాన్న వచ్చినట్టూ ఒప్పుకోవలసిందే. లేకపోయినా ఇబ్బంది లేదు. నాకేదో కొద్ది జీతపురాళ్ళు వస్తూన్నాయిగా, పెళ్ళయ్యాక నా కంట్లోనించి నిన్ను మరుగుచేసుకోను ఇక ఎన్నడూ. ఇప్పుడు ఒక్కటే నా ప్రార్థన, నీ విచ్చిన కానుక తొలిపువ్వు పూసింది. రేపటికి కూడా ఆ రేకలు రాలకుండా వుండడానికి ఆ పువ్వుక్రింద పచ్చని ఆకుపెట్టి సుతారంగా అమర్చాను. అది అట్టపెట్టెలో పెట్టి, నా స్నేహితుడు ఆ వూరు వస్తూంటే, అతనికిచ్చి పంపుతున్నాను ఉత్తరమూ, పువ్వున్నూ" అని వ్రాశాడు బదులు.

ఆ రాత్రి ఎన్నో ఆశలతోనూ, ఊహలతోనూ మరచి నిద్రపోయాడు శివరావు.

ఆ అమ్మాయి, ఆ ఉత్తరమూ, ఆ ముద్దుకు కుంకుమరంగు గులాబీపువ్వూ కళ్ళకద్దుకుని మేజామీద పెట్టుకుంది. పట్టలేని తృప్తి, సంతోషాలతో సంతోషంగా ఈవేళ అమ్మకి నాన్నకి స్వయంగా కాఫీచేసి ఇద్దామని స్టౌ వెలిగించింది.

అంతే! అనుకోని సంగతి, భయంకరం. చెంగుకి నిప్పంటుకుంది పొరపాటున. ఎల్లాగంటుకుందీ తెలియదు. ఒక్కక్షణంలో హాస్పిటలుకి చేర్చారు. తల్లీదండ్రీ గగ్గోలుపెడుతూ.

టెలిగ్రాము అందగానే, తల ఎవ్వరో కొట్టేసినట్టయింది శివరావుకి. ఆ తరువాతది ఒక ప్రణయగాథ.

రెండు మెట్లొక్కసారిగా. ఎగిరి పైకొచ్చాడు శివరావు. ఆస్పత్రిలో, రోగి గదిలోనుంచి అప్పుడే బయటకొస్తున్న. వయస్సుమళ్ళిన డాక్టరు శివరావు భుజంమీద చెయ్యివేసి ఆపి, దగ్గరగా లాగుకుంటూ "అదృష్టహీనుడా! ఒకక్షణం ఆలస్యంగా వచ్చావు. ఇప్పుడే మతి ఆఖరుగా ఒక్కసారి వచ్చింది. నీ కోసమే అల్లాడింది. నిన్నేమరీమరీ అడిగింది. ఎవ్వరిదీ ద్రోహంలేదు. కావాలని ఎవ్వరూ హాని చెయ్యలేదు. ఎవరికి వాళ్ళం కావాలని కీడు చేసుకోంకదా! కాని సుఖంకోసం ఎంత ప్రాకులాడినా ఒక్కొక్కసారి దుఃఖం తప్పదు. పూర్వకర్మను రూపం. ధైర్యంగావుండు. ముఖం బాగావేవుంది...

తయారుచేసి నర్సు పిలుస్తుంది, నిన్ను లోపలికి తీసుకివెళతా" అన్నాడు.

ఈ జ్ఞాపకాలలో శివరావు గుండెలు తల్లడిల్లినాయి. నిలువెల్లా వణికాడు.

మధ్యాహ్నం భోజనానికి. పిలవడానికి ఇందిర గదిలోకి వచ్చింది. ఆ అలికిడికి చటుక్కున వెనక్కి తిరిగాడు శివరావు. అతని కళ్ళు ఎర్రబడి వాచివున్నాయి. ఇందిర చూచింది. ఆ ముఖం బాధకి కారణం ఏమీ తెలియలేదామెకి. మేజామీద అతని కెదురుగా గోడకి తగిలించివున్న కాలేజీ పటం కంటపడింది. ఒక్కసారి దాని తీసి చూసింది. నాలుగైదు వరసలు మగ విద్యార్థులూ, నించునీ కూచునీ వున్నారు. క్రింద వరసలో కుర్చీలలో మధ్యన కూచుని అయిదుగురు ఆడపిల్లలున్నారు. ఈ పటానికి అర్థం ఏమిటో, అవి తకి అర్థంకాలేదు ఆ పటంలో గుంపుని అంత ఆలోచనగా చూడడం దేనికి? తన కాలేజీ రోజులు అంత మధురమైనవా?. ఏమిటో, ఆ పటాన్నిగాని శివరావు మూగ బాధనుగాని, ఇందిర అంత పట్టించుకో లేదు.

ఇందిరకి ఏడవనెల వచ్చాక సుభద్ర ఉత్తరాలు దగ్గర దగ్గరగానే వస్తున్నాయి. ఈసారి ఇందిర గట్టిగానే నోరు చేసుకుంది. "ఆవిడ సహాయం మాకేం అక్కర్లేదు. ఆసుపత్రిలో పురుడు పోసుకోగలను. ఆవిడ మీ స్వంత అక్కేం కాదుగా పెద్ద తండ్రి కూతురు మీద మీ కింత ఆప్యాయత ఎందుకు?"

"నాకు ఆప్యాయత యెక్కువ కాదు ఇందిరా. ఆవిడకే ఆపేక్ష యెక్కువ. నిన్ను ఇంతగా ప్రేమిస్తున్న అక్కని, కొంచెమైనా తిరిగి ప్రేమించలేవా!" అన్నాడు.

"ఏం ప్రేమో! ప్రేమాచట్టుబండలున్నూ! ఏదో నవలలలో చెప్పినట్టూ, నా చేతగాదీ ప్రేమించడం ఏమిటో" అంది.

"తప్పు. ఇందిరా నేను కాలేజీకి వెళ్ళేప్పుడూ అఖరుకి ఇంటికొచ్చేటప్పుడు కూడా, అరిశెలూ, లడ్డూలూచేసి డబ్బాలలో వేసి చేతికిచ్చేది. తలంటిపోసి ఆదరణ చూపేది. అది తప్ప నాకెవ్వరూ లేరు ఇందిరా. ప్రేమించేవాళ్ళు వుండడం అదృష్టం. తల్లీ తోబుట్టువులూ లేని దరిద్రుడను నేను" అని గదిలోకి లోపలికి వెళ్ళిపోయాడు.

సుభద్రకి, అతను జవాబేమీ ఇక వ్రాయలేదు-ఆ తరువాత.

ప్రొద్దు వాటారిపోయింది. అక్కా బావా జాడలేదు.

సాయంత్రపు చీకట్లు క్రముకుతున్నాయి. శివరావు లేచి తన గదిలోకి నడిచాడు-పాపని చూడ్డానికి. పాపని లోపల మంచంమీద వేశారు. నిద్రపోతూంది.

అప్రయత్నంగా కిటికీలోనించి పెరట్లోకి తన దృష్టి ప్రసరించింది. ఆ చిమ్మచీకటిలో కూడా పెరడు దిశగా కనిపించింది. ఒక్క అంగలో కిటికీదగ్గరగావెళ్ళి కళ్ళు నలుపుకుని మళ్ళా చూచాడు లేదు ఊహ నిజంగానే లేదు. భ్రమగాదు ఎప్పుడూ ఎదురుగా, నిటారుగా, వుండే ఎర్రగులాబీ చెట్టులేదు లేనేలేదు.

చటుక్కున వెనక్కి తిరిగాడు, అప్పుడే వచ్చింది ఇందిర గదిలోకి.

"గులాబీచెట్టు లేదేం?" అన్నాడు గాబరాగా.


జనప్రియ పుస్తకమాల

నవ్వాలంటే నవ్వాలి! బాబు 80 కార్టూన్లు 250 జోకుల సంకలనం.

సెల్ఫ్ హిప్నాటిజం: ప్రొ॥ టి.ఎస్.రావ్ రూ.15-00
సెల్ఫ్ హిప్నాటిజం అంటే ఏమిటి? మీరుగా హిప్నాటిజాన్ని ఎలా ఆచరించవచ్చు? మనోవిశ్లేషణ అంటే? సెల్ఫ్ హిప్నాటిజం వల్ల ఉపయోగాలు. హిప్నాటిజంపై డా॥ సుబ్బరంగారితో ప్రత్యేక ఇంటర్వ్యూ దీని ప్రత్యేకత.

హిప్నాటిజం: టి.ఎస్.రావ్ రూ.15-00
హిప్నాటిజం శాస్త్రీయత, హిప్నాటిజం ఉపయోగాలు తెలియచేసే శాస్త్రీయ గ్రంథం.

మనసు-మర్మం: ఎ.వెంకటేశ్వరరెడ్డి రూ.15-00
సైకాలజీపై ప్రప్రథమ శాస్త్రీయగ్రంథం. ఒకటి చెయ్యాలనుకొని మీకు తెలియకనే మరొకటి ఎందుకు చేస్తారు? మీకు చీకటంటే, సందులంటే, మనుష్యులంటే భయమా? మిమ్మల్ని మీరు దిద్దుకోవాలంటే?

స్వప్న సందేశం: ఎ.వెంకటేశ్వరరెడ్డి రూ.20-00
కలల్ని ఫ్రాయిడ్ మరి ఇతర శాస్త్రజ్ఞుల సిద్ధాంతాల ఆధారంగా మీ కలంకు భాష్యం చెప్పడం ఎలా? మిమ్మల్ని మీరు తెలుసుకోవడం ఎలా? మీ సమస్యలకు పరిష్కారమెలా? ఇది కలలపై వెలువడిన ప్రప్రథమ శాస్త్రీయగ్రంథం.

హోమియో చికిత్స: డా॥ నియాజ్ రూ.10-00
అల్లోపతి, హోమియో వైద్యాలకు వ్యత్యాసాలు. హోమియో చరిత్ర, హోమియో వైద్య విధానం, సామాన్య దీర్ఘవ్యాధులు-వాటి చికిత్స వివరించబడినవి.

ఆయుర్వేద చికిత్స: డా॥ చిన్మయ రూ.18-00
భారతీయ వైద్య శాస్త్రమైన ఆయుర్వేద చరిత్ర-ఆయుర్వేద వైద్య విధానం, వివిధ కాల సామాన్య దీర్ఘవ్యాధులు, నివారణోపాయలు వివరించబడినవి.

ఆరోగ్యచంద్రిక: డా॥ ఆర్.కె.బిజ్జల రూ.20-00
ఎన్నో ఏళ్ళుగా ఆయుర్వేద వైద్యాన్ని ఆచరిస్తూ ఇప్పుడు దాని అనుభవంతో దాదాపు 500పైగా వ్యాధులకు వైద్యచికిత్స తెలియచేసే పుస్తకం.

మాతాశిశు సంరక్షణ: డా॥ లక్ష్మీనరసమ్మ M.B.B.S. రూ.15-00
ఇందులో స్త్రీ పురుష జననేంద్రియ నిర్మాణం, గర్భధారణ, శిశువు పెరుగుదల, గర్భిణీ స్త్రీలలో వచ్చు వ్యాధులు-తీసుకోవలసిన జాగ్రత్తలు, బాలింత జబ్బులు నివారణ, పిల్లల పెంపకం శాస్త్రీయంగా వివరించబడినవి.

మాజిక్: జాదుసామ్రాట్ "షాదో" రూ.15-00
ఆంధ్ర స్టార్ "షాదో" తనదైన శైలిలో మిమ్మల్ని నిశ్చేష్టులను చేసే రీతిలో, ప్రతి ట్రిక్కి అవసరమైన బొమ్మలతో "మాజిక్" లోని గుట్టు తెలియచేస్తూ వెలువరించిన మాజిక్ బుక్.

యోగాసనములు: కె.రాజశేఖర్ రూ.12-00
సంపూర్ణ ఆరోగ్యానికి యోగాసనాల ఆవశ్యకత, యోగాసనాల నిర్వహణ (ప్రచిత్రంగా) ఏ ఆసనం వల్ల ఏ ఉపయోగం. ఆహార నియమాలు చర్చించబడినవి.

పల్లవి పబ్లికేషన్స్
ఏలూరురోడ్ * విజయవాడ-2

"లేదు. ఆ దిక్కుమాలిన చెట్టుమీద మీకెందుకు మమకారం?" అంది నిర్లక్ష్యంగా.

"ఆఁ" అన్నాడు శివరావు.

"ఆచెట్టు కొట్టించి పెంటకుప్పమీద వేయించాను. నేలంతా చదునుచేసి ఇసకపోయిస్తున్నాను. పాకు ఎదిగిన తరువాత ఆడుకుంటుంది."

"నీవా! కొట్టించావా? ఎవర్నడిగి!"

ఏం ఆ చెట్టువల్ల ఏం లాభం? ఇదిగో ఆఖరిని ఒక్క పువ్వుంటే కోసుకొచ్చాను"

అని ముక్తసరిగా అంటూ, తన వెనుక నడుంమీద ముడుచుకున్న చేతులు ముందుకు తీసి, చేతిలో వున్న పువ్వును చూపించింది. ఇంతవరకూ మతిబోయినవాడిలా, ఇందిర ముఖం చూస్తూ నిలబడ్డ శివరావుకి మతివచ్చింది. ఆఖరుసారి పువ్వుని ఇంత దగ్గరగా చూచింది ఎప్పుడు? ఈ పరిమళం తననావరించిందెపుడు? ఇప్పుడీ చేతుల్తోనా? ఆనాడు....అవును ఆనాడు తన ఆరాధ్య దేవతకి అంతిమ అలంకారంగా, నల్లటి జుట్టులో ఈ రక్తవర్ణపు పువ్వు అమర్చాడు. అదే కడసారి చూపు.

శివరావు పిచ్చివాడిలా బయటికిదూసి వెళ్ళిపోయాడు ఆ గదిలో నించి.

ఇందిరకి అర్థంలేని ఆవేశం వచ్చింది. అలాగే నిలబడి వుంది.

అప్పుడే బండిదిగిన సుభద్ర కాళ్ళు కడుక్కుని గదిలోకి వచ్చింది. వస్తూనే మంచంమీదికి వంగి, నిద్రలో వున్న పాపాయిని తృప్తిగా తల నిమురుతూ, "చిట్టితల్లి! పేరేం పెట్టారమ్మా, మా చిరంజీవికి మీరు. మీ అమ్మగారి పేరా, మా పిన్నిగారి పేరా?" అంది ఇందిర కేసి చూస్తూ.

"మమ్మల్ని అడిగారా ఆయన? అదీగాదు, ఇదీగాదు, మా ఇంటా ఒంటా లేని పేరు. ఏదో కుసుమట, కుసుమ!" అంది ఇందిర.

అప్పుడే గదిలోకి వస్తున్న అంకయ్యగారు "కుసుమా! కుసుమా!" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఏం అలా అన్నారూ?" అంది ఆశ్చర్యంగా ఇందిర.

"ఏమీ లేదమ్మా, నిన్ను భగవంతుడు ఆశీర్వదిస్తాడు. ఆ చిన్నతల్లినీ నిన్నూన్నూ" అన్నాడు.

"అంటే? చెప్పండి" గట్టిగా అడిగింది ఇందిర.

"కుసుమ నా కూతురమ్మా. నా ఒకే ఒక కూతురు. అదిగో, ఆ గ్రూపు ఫొటోలో మధ్యన వున్నది అదే. చాలా చదువరి" అన్నాడు అమాయకపు అంకయ్య పటం చూపిస్తూ.

"ఆఁ! అదా సంగతి! నీ కూతురా? ఆ ముదనష్టపు పేరు నా కూతురికి పెట్టాడా ఆయన? అందుకా అంత మమకారం ఆ పేరుమీద!" అంది కళ్ళెర్రచేస్తూ ఇందిర.

చేసిన పొరపాటు వెంటనే గ్రహించుకున్నాడు అంకయ్య. "కోపగించుకోకు అమ్మా, ఏ పాపమూ లేదు. నీకే కొరతా వుండదు, నీ సుఖమే మేమంతా కోరేది" అన్నాడు హృదయపూర్వకంగా. "వస్తూంటేనే, ఆ పేరు వినపడ్డదమ్మా, నా కడుపులో ఏదో దేవినట్టయింది. పైకి మాట జారానమ్మా. నాది కన్నకడుపు, అర్థం


"నాణ్యతకు మారుపేరు "స్టాండర్డ్ రూఫ్"



★ మన్నికైనది & పొదుపైనది.
★ అనువైనది & దృఢమైనది.
★ అగ్ని నుండి కాపాడునది.

కోళ్ళ ఫారములకు, పశువులశాలలకు, టూరింగ్ టాకీసులకు, కుందేళ్ళ ఫారములకు మరియు రైసుమిల్లులకు మొదలైనవాటికి వాడుచున్నారు.

తయారుచేయువారు:

గ్రామ్స్: స్టా రూఫ్ ఫోన్: 63931

**దీ స్టాండర్డ్ రూఫింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్**

(నాణ్యతే ధ్యేయంగా గల సంస్థ)

పెద్దిభొట్లవారి వీధి, గవర్నరుపేట,

విజయవాడ-520 002.

చేసుకో తల్లీ!" అన్నాడు ప్రాధేయ తూ.

"ఇందిరా! భయపడకు. నా తురు లేదు. చనిపోయింది. మా కడుపులో చిచ్చుపెట్టి కాన షను రోజునే పోయింది. పొరపాటున నిప్పంటుకుంది. మర, మా అమ్మగదూ!" అంది సుభద్ర.

"ఆ! అయితే అన్నీ ఇప్ప మైనయి, నా కర్థమయినయి. నీ కూతురు చిచ్చుపెట్టింది మీక్కా , మా కొంపకి. ఇన్నాళ్ళూ ఈ మనిషికి నిప్పంటే భయం, మీద ప్రేమ అనుకున్నాను. ఏం సంగవాచిలా ప్రవర్తించాడు ఈ యింటాయన ఇన్నాళ్ళూ. ఈవేళ తేలిపోయింది. ఆ ఫొటోలో వున్నది దయ్యం! అది చచ్చి దయ్యమై మా కొంపకి చుట్టుకుంది. ఆ దయ్యం ఇంకా మమ్మల్ని సాధిస్తూనే వుందన్నమాట! దాని సం తీ, ఈ యింటాయన సంగతీ ఈవేళ ప్రపంచానికి తెలియాలి. నే బయటపెడతా. ఏమి చేస్తానో చూడు!" అరుచుకుంటూ పరుగెత్తు ప్రక్కన వున్న దేముడి గదిలోకి వెళ్ళి టకటక గడియ వేసు ంది.

వెంటనే వెనక పరిగెత్తుకుం వెళ్ళి, సుభద్ర బిగించిన తలుపుల "తలుపు తియ్యమ్మా తిం!" అని అరుస్తూ కాళ్ళా, చేతులా, గట్టిగా దబ్‌దబ్‌మని కొడు ంది.

"ఓ శివా! శివా!" అంటూ వేపూ, పెరటివేపూ గాబరాగా పరిగెట్టాడు అంకయ్య.

శివరావుని పిల్చుకుని లోపలి పరిగెట్టుకుంటూ వచ్చేసరికల్లా, ఇంట్లోనించి కేకలూ గోలలూ వినిపి వినయి. మనుష్యులు పరిగెట్టుకొస్తున్నారు. ఇంటిపై పెంకుల కప్పులోనించి ఇల్లు తగలబడ్డంత పొగ క్రమ్ముతూంది.

అ తే, తలుపులు విరగకొట్టి లోపల ప్రవేశించేటప్పటికల్లా అంతా అ పోయింది. "గదిలో మూలనున్న కిరసనాయిలు, మీద పోసుకుని పుడు దీపం అంటించుకుంది.

— ఎంత అఘాయిత్యం! అయ్యయ్యో!" అంటూ చుట్టూ జనంలోని చి కేకలు వినిపించినయి.

"అమ్మో! అమ్మో!" అంటూ ఇందిరకేసి పరిగెట్టబోయాడు శివరావు.

"బాబూ, అయిపోయింది. అక్కడ వున్నది కట్టె. మతిబోయి వున్నావు. నీవూ గాయపడితే ఎల్లాగ. నీవు చెయ్యగలిగింది ఏమీ లేదు. నీ వెనక కదలలేని నాన్నగారు, పాపాయి వున్నారు, రా" అంటూ తనవైపు లాగుకుని అదిమి కావిలించుకున్నాడు. అంకయ్య దుఃఖం ఆపుకుంటూ.

చూడలేక శివరావు, అంకయ్య భుజంమీద తలపెట్టి, కళ్ళు గట్టిగా మూసుకున్నాడు.

ఆరిపోతూన్న ఆ నిప్పులకు కొంచం దూరంగా, చెదిరివచ్చి పడినట్టూ, కాస్తకూడా కాలకుండా, కమలనైనా కమలకుండా ఏమీ కందకుండా, రాత్రి దీపాల వెలుగులో పడివుంది, ఇందిర చేతిలో, ఇందాకటి ంచీ వున్న, ఆఖరి ఎర్రగులాబీ పువ్వు—అదీ ఒక నిప్పుకణంలా. ●●●


## 10th క్లాస్ సప్లిమెంటరీ విద్యార్థినీ విద్యార్థులకు సువర్ణావకాశం!

రాష్ట్రంలో మొ దిసారిగా వినూత్నమైన పద్ధతిలో, సెప్టెంబరులో 10th పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు వారి విలువై విద్యాకాలము వృథాకాకుండా ఇంటర్మీడియట్ చద వుటకు 1986 సం. అక్టోబరు నుండి మా క్రాంతి రెసిడెన్షియల్ జూనియర్ లేజీలో సప్లిమెంటరీ బ్యాచ్‌ని ప్రారంభించినాము. ఆ విద్యార్థులు 1987 సెప్టెంబరులో మొదటి సం. ఇంటర్ పరీక్షలు వ్రాసినా రెండవ సం. పరీక్షలు 1988 సెప్టెంబరులో వ్రాయుటానికి 'INTERMEDIATE BOARD' అనుమతించినది.

సెప్టెంబరు వ వ్రాసి 10th పాసయిన విద్యార్థి మా కాలేజిలో చేరినట్టయితే మళ్ళీ సెప్టెంబరు (అంటే 1988 సెప్టెంబరు) లో మొద సంవత్సరం ఇంటర్ పరీక్షలు వ్రాయవచ్చు. తదు 1989 సెప్టెంబరులో రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలు వ్రాయ చ్చు. ఆ తరువాత మిగిలే ఆరునెలలు ఎంట్రన్స్ కోచింగ్‌కు వీలుగా ఉంటుంది. అదే రెగ్యులర్ కాలేజిలో జూన్‌లో చేరినట్లయితే 989 మార్చిలో మొదటి సంవత్సరం, 1990 మార్చిలో రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలు వ్రాయవలెను. ఒకవేళ ఉ ర్ణుడు కాలేకపోయినట్లయితే ఇంకొక సంవత్సరం వృథా అవుతుంది. అదే మా కాలేజిలో చేరి ఉత్తీర్ణుడు కాలేకపోయినా మార్చిలో రీక్షలు వ్రాసుకునే అవకాశం ఉంటుందిగాని విద్యా సంవత్సరము వృథాకాదు. కావున సెప్టెంబరు విద్యార్థులందరూ ఈ ని అవకాశమును సద్వినియోగ పరచుకొనవలసిందిగా కోరుచున్నాము.

EXPRESS

● M.P.C, Bi.P.C, M.E.C, C.E.C. గ్రూపులకు అడ్మిషన్లు ప్రారంభమైనవి.

M. సోమేశ్వరరావు M.S.C. ప్రిన్సిపాల్ RETIRED PRINCIPAL OF S.R.R. & C.V.R. GOVT. COLLEGE, VIJAYAWADA

# క్రాంతి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

స్థాపితం 1985

నాగార్జుననగర్, విజయవాడ-520 008, ఫోన్: 64072 (సిద్ధార్థ మెడికల్ కాలేజి ఎదుట)

★ గమనిక: విద్యార్థినులకు మా మహిళా కళాశాలలో ప్రత్యేకంగా అడ్మిషన్లు ప్రారంభమైనవి.